మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :06 ఎడిటర్: గౌడిశాల సోమయ్య మంగళవారం 10-06-2025 పేజీలు :8 వెల : 3 రూ

## తమిళనాట అధికారం మాదే..



ఒడిశా, హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల విజయాలతో ఉత్సాహంగా ఉన్న కేంద్రహోంమంత్రి అమిత్ షా, వచ్చే ఏడాది తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో కూడా ప్రత్యర్థులను ఓడించి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.'తమిళనాడులో బీజేపీ-ఏఐడీఎంకే కూటమి అధికారంలోకి రాబోతోంది. నేను ఢిల్లీలో ఉన్నా..నా చెవులెప్పుడూ తమిళనాడులోనే ఉంటాయి. ముఖ్యమంత్రి స్టాలిన్ చెబుతున్నారు..అమిత్‌షా ఎప్పటికీ డీఎంకేను ఓడించలేడని. అదీ నిజమే. ఓడించేది నేను కాదు.. తమిళనాడు ప్రజలు ఓడిస్తారు'.. ఇది అమిత్‌షా మాట. ప్రజల సెంటిమెంట్ ఎలా ఉంటుందో తెలిసినవాడిగా చెబుతున్నానంటూ అమిత్‌షా చెప్పడం వెనుక వ్యూహం ఏంటి.. అన్నదానిపై ఇప్పుడు రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. తమిళనాడులో ఏఐడీఎంకేతో అలయన్స్‌లో ఉంది బీజేపీ. తమిళనాడు అంటే.. ద్రవిడ పార్టీలు తప్ప మరో పార్టీ అక్కడ గెలిచిన చరిత్రలేదు. కానీ, అమిత్‌షా మాటల్లో కాన్ఫిడెన్స్ చూస్తుంటే.. 2026లో బ్లాక్ బస్టర్ హిట్ కొడతారా అన్న డిస్కషన్ మొదలైంది.

2లో

# ఢిల్లీ పర్యటనకు సీఎం రేవంత్



: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఉదయం 10.20 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి సీఎం బయలుదేరనున్నారు. ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు. కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపు పై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. నేడో, రేపో మంత్రులకు శాఖల కేటాయింపు.. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దుపోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హెూం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశుసంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## 11 ఏళ్ల మోదీ పాలన స్వర్ణయుగం: అమిత్‌షా



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీనాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ట్వీట్ చేశారు ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, దిశానిర్దేశం లేని పాలన కొనసాగేదని అన్నారు. 'గరిష్ట పాలన-కనిష్ఠ ప్రభుత్వం' అనే సిద్ధాంతంతో గత 11 ఏళ్లుగా అభివృద్ధి వేగాన్ని పునర్నిర్వచించామని చెప్పుకొచ్చారు.

## రాహుల్ ఘాటు విమర్శ



న్యూఢిల్లీ: కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో జవాబుదారీతనం లోపించిందని, కేవలం ప్రచారార్భాటమే కనిపిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. వర్తమానం గురించి కేంద్రం మాట్లాడటం మానేసి 2047 గురించి కలలు కంటోందని విమర్శించారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ప్రయాణికులతో కిక్కిరిసిన లోకల్ ట్రైన్ నుంచి కిందపడి నలుగురు ప్రయాణికులు ఆదివారం మృతిచెందడం, ఆరుగురు గాయపడిన ఘటన అనంతరం రాహుల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఈ విమర్శలు గుప్పించారు. మోదీ ప్రభుత్వం 11 ఏళ్లు సేవలను సెలబ్రేట్ చేసుకుంటుంటే.. ముంబై నుంచి వచ్చిన విషాద వార్త వాస్తవ పరిస్థితికి అద్దంపడుతోందని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. రైలు నుంచి పడి పలువురు ప్రాణాలు కోల్పోయారని, కోట్లాది మంది ప్రజలకు భారత రైల్వేలు వెన్నెముక వంటిదని, కానీ ఈరోజు ఆ సంస్థ అభద్రత, రద్దీ, గందరగోళానికి చిహ్నంగా మారిందని ఆరోపించారు.

## విజన్ - 2047కు శ్రీకారం



వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా విజన్%-%2047 ప్రణాళిక అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం శ్రీకారం చుట్టింది. జిల్లాలో తలసరి ఆదాయం పెం పుదల లక్ష్యంగా విజన్ ప్రణాళిక రూపొందించింది. ఏలూరు జిల్లాకంటే పశ్చిమ గోదావరి తలసరి ఆదా యంలో వెనుకబడింది. ఇక్కడ ఏడాది తలసరి ఆదాయం రూ.1.65 లక్షలు కాగా, ఏలూరు జిల్లాలో రూ.2 లక్షల వరకు ఉంది. మెట్టలో ఇటీవల పామా యిల్‌తోపాటు ఇతర పంటలు వృద్ధిలోకి వచ్చాయి. కాని పశ్చిమ ఆక్వా, వరి రంగాలపైనే ఆధారపడింది. పరిశ్రమలు అంతగా లేవు. ఆక్వా కూడా ఇటీవల తిరోగమనంలో పయనిస్తోంది. వీటిని అ?ధిగమించ డంతోపాటు ఆక్వా, ఉద్యాన సాగు, పారిశ్రామిక, ఉపాధి రంగాలు ప్రాధాన్యం ఇచ్చేలా విజన్%-%2047 రూపకల్పన చేశారు. విద్య, వైద్య రంగాల్లోనూ జిల్లా వృద్ధికి కార్యాచరణ చేపట్టారు. క్షేత్రస్థాయిలో అన్ని శాఖల నుంచి సమాచారాన్ని సేకరించారు. విజన్%-

2లో

## ప్రయాణికులకు షాకిచ్చిన ఆర్టీసీ.

హైదరాబాద్, జూన్ 09: ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్‌ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే

## నీచుడు, అతను మామూలోడు కాదు,



ఇంటర్నెట్ డెస్క్: మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడు అని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిందని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్‌విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ

2లో

# సంపాదకీయం

పార్లమెంటులో (3 ఫిబ్రవరి 2025న) నా ఉపన్యాసంలోను, అనంతరం విలేఖర్ల సమావేశంలోను గత ఏడాది నవంబర్‌లో మహారాష్ట్ర విధానసభ ఎన్నికలను నిర్వహించిన తీరు తెన్నుల పట్ల ఆందోళన వ్యక్తం చేశాను. మన దేశంలో ఎన్నికలు ఎప్పుడు, ఎక్కడ జరిగినా వాటి సక్రమ, నిష్పాక్షిక నిర్వహణను ప్రతిసారీ కానప్పటికీ అనేకసార్లు శంకించాను. చిన్నతరహా మోసం గురించి నేను మాట్లాడడం లేదుబీ మన జాతీయ సంస్థలను కైవసం చేసుకోవడంతో సహా సంభవిస్తున్న భారీ వంచనపై నా వ్యాకులతను వ్యక్తం చేస్తున్నాను. ఏమిటా వంచన? ఎన్నికల ఫలితాలను కుతంత్రంతో అనుకూలంగా మార్చుకోవడమే ఆ మోసం. అవును, మన ఎన్నికలలో పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరుగుతోంది. అంతకు ముందు కొన్ని ఎన్నికల ఫలితాలు విడ్డూరంగా ఉన్నా 2024 మహారాష్ట్ర విధానసభ ఎన్నికల ఫలితాలు అసాధారణంగా ఉన్నాయి. ఆ అనూహ్య ఫలితాలు నన్నూ, మరెందరినో దిగ్భ్రాంతి పరిచాయి. విజయంపై ఆశోపహతులయినవారు తెంపరితనంతో భారీ రిగ్గింగ్‌కు పాల్పడి సాధించిన ఫలితాలవి. ఆ వంచనను కప్పిపుచ్చేందుకు సకల ప్రయత్నాలు చేసినప్పటికీ దాచిన వాస్తవాలు అన్నీ ఎలాంటి అనధికారిక మూలాధారాల ఆలంబనతో పనిలేకుండా అధికారిక గణాంకాల నుంచే బహిర్గతమయ్యాయి. అంచెలంచెలుగా ఆ అక్రమానికి పాల్పడేందుకు అనుసరించిన వ్యూహాలు, పద్ధతులు, ప్రక్రియలూ వెల్లడయ్యాయి. ఆ ఎన్నికల అక్రమం ఎలా మొదలై, ఎలా పరిపూర్తి అయిందో విపులంగా చూద్దాం. ప్రథమ పర్వం%–% ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించే అధికారులను నియమించే ప్యానెల్‌ను మార్చివేయడం: ఎన్నికల కమిషనర్లను ప్రధానమంత్రి, హోం మంత్రి 2:1 మెజారిటీతో ఫలప్రదంగా ఎంపిక చేయడాన్ని 2023 ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం సుసాధ్యం చేసింది. ఆ నియమకాలపై నిర్ణయం తీసుకునే త్రిసభ్య ప్యానెల్‌లో మూడో సభ్యుడు అయిన ప్రతిపక్ష నాయకుడి సూచన ప్రతిసారీ మెజారిటీ ఓట్లతో తిరస్కృతమవుతుంది.ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే ప్యానెల్‌లో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర కేబినెట్ మంత్రికి స్థానం కల్పించిన నిర్ణయం న్యాయబద్ధమైనది కాదు. నైతిక సమంజసత్వం లోపించిన నిర్ణయమది.రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘంలో తటస్థ మధ్యవర్తిని తొలగించేందుకు ఉన్నత పదవులలో ఉన్నవారు సంబంధిత నియామకాల చట్టాన్ని మార్చేందుకు పనిగట్టుకుని ఎందుకు ప్రయత్నించారు? ద్వితీయ పర్వం%–% నకిలీ ఓటర్లతో ఓటర్ల జాబితాను విస్తరించడం: 2019 విధానసభ ఎన్నికలలో మహారాష్ట్రలో నమోదైన ఓటర్ల సంఖ్య (ఎన్నికల సంఘం డేటా ప్రకారం) 8.98 కోట్లు. ఐదు సంవత్సరాల అనంతరం 2024 లోక్‌సభ ఎన్నికలకు ఆ ఓటర్ల సంఖ్య 9.29 కోట్లకు పెరిగింది. అయితే కేవలం ఐదు నెలల తరువాత నవంబర్ 2024 విధానసభ ఎన్నికల నాటికి ఆ ఓటర్ల సంఖ్య 9.70 కోట్లకు పెరిగింది. ఐదు సంవత్సరాల పాటు అతి నెమ్మదిగా 31 లక్షలు పెరిగిన ఆ ఓటర్ల సంఖ్య కేవలం ఐదు నెలల్లో, అవును ఐదు నెలల్లోనే 41 లక్షలకు ఉరుకులు పరుగులు తీసింది! ఇదొక ఆశ్చర్యకరమైన పెరుగుదల. ఇదెంత అపురూపమైన విషయమంటే నమోదైన మొత్తం ఓటర్లు 9.70 కోట్ల మంది కాగా ప్రభుత్వ సొంత అంచనాల ప్రకారమే మహారాష్ట్రలోని మొత్తం వయోజనులు 9.54 కోట్ల మంది మాత్రమే! తృతీయ పర్వం%–% జాబితాలో పెరిగిన ఓటర్ల సంఖ్య కంటే పోలింగ్‌లో పాల్గొన్న ఓటర్ల సంఖ్య ఎక్కువ కావడం: ఓటుహక్కు వినియోగించుకున్నవారికి, పరిశీలకులకు నవంబర్ 2024 మహారాష్ట్ర విధానసభ ఎన్నికల పోలింగ్ యథాప్రకారం మామూలుగానే కన్పించింది. ఎన్నికలు జరిగిన ప్రతిచోటా ఎప్పుడూ సంభవించినట్టుగానే ఆ దినం మహారాష్ట్రలో ఎల్లెడలా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఓటు వేసి ఇళ్లకు వెళ్లిపోయారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ కేంద్రాలలోకి ప్రవేశించిన వారిని ఓటు వేసేంతవరకు అక్కడే ఉండిపోవడానికి అనుమతించారు.అయితే, ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద కొండవీడు చాంతాడులా బారులు తీరినట్లు గానీ, పెద్ద సంఖ్యలో గుమిగూడినట్లుగానీ పత్రికలు, ప్రసార సాధనాలు వెల్లడించనేలేదు. అయితే ఎన్నికల సంఘం భోగట్టా ప్రకారం ఓటు వేసేందుకు ఓటర్లు కిలోమీటర్ల పొడవునా బారులు తీరారు. సాయంత్రం 5 గంటల సమయానికి 58.22 శాతం మంది తమ ప్రజాస్వామ్య హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ వ్యవధి ముగిసిపోయినప్పటికీ ఓటు వేసేందుకు మరింత మంది పోలింగ్ కేంద్రాలకు వస్తూనే ఉన్నారు.

# తమిళనాట అధికారం మాదే..

తమిళనాడులో బీజేపీ స్థానిక సమస్యలపై దృష్టి సారించి, క్షేత్రస్థాయిలోసైలెంట్‌గా తనపని తాను చేసుకుపోతోంది. మదురై, కోయంబత్తూర్, చెన్నైలో కార్యకర్తల సమావేశాలతో సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేస్తోంది. డీఎంకే ప్రభుత్వంపై అవినీతి, మహిళలపై నేరాలు, చట్టవ్యవస్థ వైఫల్యం ఆరోపణలను ప్రచార అస్త్రాలుగా ప్రయోగిస్తోంది. స్థానిక నాయకులైన అన్నామలై, నైనార్ నాగేంద్రన్ నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది. పొత్తులను విస్తరించేందుకు పీఎంకే, డీఎండీకే వంటి స్థానిక పార్టీలతో చర్చలు జరుపుతోంది. అమిత్ షా రెండు నెలల్లో రెండుసార్లు తమిళనాడు సందర్శించి, విద్యలో తమిళ భాష ప్రాధాన్యతను హైలెట్ చేస్తూ వస్తున్నారు. ఈ విధానం ద్వారా స్థానిక ఓటర్ల మనసు గెలుచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు అమిత్‌షా. తమిళనాడులో ఎన్డీఏ విస్తరణకు బీజేపీ ప్రాధాన్యత ఇస్తోంది. గతంలో ఏఐఏడీఎంకేతో పొత్తు విఫలమైనప్పటికీ, మళ్లీ అలాంటి తప్పులు జరగకుండా పకడ్బందీ ప్లాన్‌లతో ముందుకు వెళ్తోంది. కూటమి అధికారంలోకి వస్తే.. పళనిస్వామికే సీఎం పీఠం దక్కుతుందని అమిత్‌షా ఇదివరకే ప్రకటించారు. అలాగే చిన్న పార్టీలతోనూ సంప్రదింపులు జరుపుతోంది. స్థానిక సమస్యలైన నీటి కొరత, ఉపాధి, విద్యను ప్రచారంలో ముందుంచుతోంది.

ఇక పశ్చిమబెంగాల్‌లో బీజేపీ టీఎంసీ ప్రభుత్వంపై దూకుడు వ్యూహం అనుసరిస్తోంది. కోల్‌కతా, హౌరా, దుర్గాపూర్‌లో కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలాన్ని పెంచే ప్రయత్నం చేస్తోంది. టీఎంసీ సర్కారు హయాంలో జరుగుతున్న హింస, అవినీతిని ఎత్తిచూపుతూ, ఓటర్లలో అసంతృప్తిని రేకెత్తించే ప్రయత్నం చేస్తోంది. సువేందు అధికారి, దిలీప్ ఘోష్ నేతృత్వంలో బీజేపీ కార్యకర్తలు బూత్ స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. 2021 ఎన్నికల్లో బీజేపీ 77 సీట్లు గెలిచినప్పటికీ, టీఎంసీ హింస కారణంగా కార్యకర్తలు బాధపడ్డారని షా ఆరోపించారు. ఈసారి స్థానిక నాయకులను ముందుంచి, మత విద్వేషాలను ఎదుర్కొనే విధంగా వ్యూహాలను సిద్ధం చేస్తోంది. హిందూ ఓటర్లను ఆకర్షించేందుకు రామమందిరం, జాతీయవాద భావజాలాన్ని ప్రచారంలో ఉపయోగిస్తున్నారు. అలాగే టీఎంసీయేతర పార్టీలతోనూ పొత్తు అవకాశాలు పరిశీలిస్తూ, అధికార పార్టీ ఓటు బ్యాంకును చీల్చే వ్యూహం అనుసరిస్తోంది.

బీజేపీ రెండు రాష్ట్రాల్లోనూ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించింది. తమిళనాడులో 60వేల బూత్ కమిటీలను, పశ్చిమబెంగాల్‌లో 8వేల బూత్ కమిటీలను ఏర్పాటు చేసే లక్ష్యంతో పనిచేస్తోంది. యువ కార్యకర్తలను శిక్షణ ఇస్తూ, సోషల్ మీడియా ద్వారా ప్రచారాన్ని తీవ్రతరం చేస్తోంది. అమిత్ షా స్వయంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో సమన్వయం పెంచుతున్నారు. రాష్ట్రాల్లోని అసంతృప్త ఓటర్లను గుర్తించి, వారి సమస్యలను ప్రచారంలో ఎత్తిచూపే వ్యూహం అమలు చేస్తోంది. ఈ ప్రక్రియలో స్థానిక నాయకులకు స్వయంప్రతిపత్తి ఇవ్వడం ద్వారా పార్టీ బలం పెరిగేలా కార్యాచరణ సిద్ధం చేశారు. మరి అమిత్‌షా వ్యూహాలు తమిళనాడు, వెస్ట్‌బెంగాల్‌లో విజయాలను నమోదు చేస్తాయా అన్నది చూడాలి.

# విజన్ - 2047కు శ్రీకారం

% 47కు అనుగుణంగా సమాచారాన్ని సేకరించేందుకు జిల్లా అధికారులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమం అమలుకు ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించారు. వీరితోపాటు ప్రతి నియో జకవర్గంలోనూ ఐదుగురు సచివాలయ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఇందుకు ప్రత్యేక సెల్ ఉంటుంది. ఐదుగురు సచివాలయ సిబ్బంది ప్రతిరోజు నియోజ కవర్గాల్లో వివరాలను సేకరించి ప్రత్యేక అధికారు లకు సమాచారం ఇస్తారు. వీరిచ్చే నివేదికలపై సమీక్షలు నిర్వహించి తదుపరి కార్యాచరణకు మార్గ నిర్దేశం చేస్తారు భీమవరంటౌన్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): 'నియోజ కవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు ప్రభుత్వ కార్యాలయం లేదు. ఇప్పుడు విజన్%–%2047 యాక్షన్ ప్లాన్ యూని ట్ల ఏర్పాటుతో ఆ లోటు తీరింది. జిల్లా, నియోజక వర్గంలో ఈ యూనిట్ కార్యాలయాలు పూర్తిస్థాయి లో పనిచేస్తాయి. ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలతోపాటు తొమ్మిది మంది టీమ్‌ను ఇస్తు న్నాం. విజన్ అమలును తర్వాత స్థాయికి తీసుకు వెళ్లాల్సింది ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికా రులే' అని సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం సచివాలయం నుంచి 26 జిల్లాలు, 175 నియోజక వర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయా లను వర్చువల్‌గా ప్రారంభించి, వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ప్రతినిధులు, అధికారులతో విజన్ అమలుపై చర్చించారు. భీమవరం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ నాగరాణి, జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, వివి ధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 'జిల్లా యూనిట్‌కు ఇన్‌ఛార్జి మంత్రి చైర్మన్, ఎంపీ వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, సీపీవో కన్వీనర్, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యులు. నియో జకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్‌కు ఎమ్మెల్యే అధ్యక్షు డు. నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కార్యనిర్వహణ ఉపాధ్యక్షులు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, మునిసిపాలిటీ, నగర పంచాయతీ చైర్మన్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు సభ్యులు. నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఎంపీడీవో కన్వీనర్‌గా వ్యవహరిస్తారు' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# నీచుడు, అతను మామూలోడు కాదు,

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనుడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు'. అని బండి సంజయ్ చెప్పారు.ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు.. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని..18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు.

# ప్రయాణికులకు షాకిచ్చిన ఆర్టీసీ.

అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది.ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా కార్పొరేటర్ నాగేందర్ యాదవ్..



**నమస్తే హైదరాబాద్,(శేరిలింగంపల్లి న్యూస్)** శేరిలింగంపల్లి డివిజన్‌లోని ఆదర్శ్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. ఆదర్శ్ నగర్‌లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్‌తో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. డ్రైనేజీ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన వెంటనే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని, అధికార యంత్రాంగం నిత్యం పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

అభివృద్ధి పనులపై అధికారులు, ప్రజలు దృష్టి సారించాలని కోరారు. అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషితో డివిజన్‌లో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుకుందామని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సత్యనారాయణ, రమేష్, నరసింహారెడ్డి, కృష్ణ గౌడ్, సత్యం, నరసింహ, పవన్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా విత్తనాలు ఎరువులు విక్రయించరాదు

## ఎడిఎ ఎల్.రమేష్ బాబు

**నాగారం, నమస్తే హైదరాబాద్: (జూన్ 09)** నిబంధనలకు విరుద్ధంగా విత్తనాలు ఎరువులు విక్రయించరాదని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎల్. రమేష్ బాబు అన్నారు.మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలోని రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల చట్టంపై వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) ఎల్.రమేష్‌బాబు సోమవారం డీలర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. డీలర్లు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను విక్రయించేటప్పుడు చట్టపరమైన నిబంధనలు, విధివిధానాలు పాటించాలని సూచించారు. డీలర్లు విత్తన నాణ్యత, గడువు తేదిల నిర్వాహణ చూసుకోవాలన్నారు. స్టాక్ బోర్డుపై ధర ప్రదర్శన, ఎరువుల నిల్వల వివరాలు ప్రదర్శించాలన్నారు. డీలర్లు ఎరువులు, విత్తనాల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, పురుగు మందుల వాడకం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కష్ణకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయిరాజ్, శ్వేత, శ్రీనివాస్, ఆయా గ్రామాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ నాగారం మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**నాగారం, నమస్తే హైదరాబాద్: (జూన్ 09)** భారతీయ జనతా పార్టీ నాగారం మండల నూతన కార్యవర్గాన్ని ఆపార్టీ మండల అధ్యక్షుడు కుంభం కర్ణాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల కన్వీనర్‌గా ఎల్లాచారి, ఉపాధ్యక్షులుగా నర్సింగ వెంకన్న, బొల్లేట్ల సురేష్, బి.కిరణ్, ప్రధాన కార్యదర్శులుగా వీరభద్రయ్య, పడమటింటి గిరిప్రసాద్, కార్యదర్శులుగా మంగపండ్ల కొమిరెల్లి, పేరాల చింటు, నోముల యాకు, కొత్తోజు ఎల్లాచారి, కోకన్వీనర్‌గా కన్నెబోయిన బుచ్చిబాబు, కోశాధికారిగా నీలం లింగయ్య, సభ్యులుగా కన్నెబోయిన భాగ్యమ్మ, అంజయ్య, వీరబ్రహ్మచారి, గణేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమన్వయము చేసుకుంటూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం భవిష్యత్తులో పార్టీ లక్ష్య సాధనకు అంకితభావంతో పనిచేయాలని, పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కార్యాచరణ, యువతలో చైతన్యం నింపే విదంగా దిశా నిర్దేశం చేశారు. అలాగే నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ కౌన్సిలర్ లక్ష్మినారాయణ, కౌన్సిలర్ నర్సయ్య, మండల అధ్యక్షుడు కుంభం కర్ణాకర్, మొల్కపురి చిరంజీవి, వంగూరి మహేష్, బాషబోయిన యాదగిరి, బట్టు సోమేష్, వంగూరి వీరేష్ , పచ్చిపాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దారులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్ అదిరిపోయే న్యూస్




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ సరుకుల పంపిణీ సమయాన్ని ఈ నెల 30వ తేదీ వరకూ పొడిగించింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి తెలంగాణలో రేషన్ దుకాణాలలో ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే.

ఒకేసారిమూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని అందించాలని నిర్ణయం తీసుకుంది. రానున్న మూడు నెలలు ప్రకృతి వైపరీత్యాలు వచ్చే అవకాశమున్నందున మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి అందించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలతో ఒక్కొక్క రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుడికి పద్దెనిమిది కేజీల బియ్యాన్ని అందిస్తుంది. కుటుంబంలో ఎంత మంది ఉన్నప్పటికీ అన్నిపద్దెనిమిది కేజీల బియ్యాన్ని ఇవ్వాలని నిర్ణయించింది.

మూడు నెలలకు ఒకేసారి ఇస్తుండటంతో.

అయితే ఒకేసారి రేషన్ బియ్యం ఇస్తుండటంతో రేషన్ దుకాణాల వద్ద రద్దీ పెరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకూ క్యూ లైన్ లతో పడిగాపులు పడుతున్నారు. అనేక మంది జాగారం చేయాల్సి వస్తుంది. తీరా తమ వంతుకు వచ్చేసరికి స్టాక్ అయిపోతుండటంతో నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అందుకే ఈ నెల 30వ తేదీ వరకూ రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయని,అందరికి పంపిణీ చేయడానికి సరిపడా స్టాక్ రేషన్ దుకాణాల వద్ద ఉందని ప్రభుత్వం ప్రకటించింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డులున్న వారందరికీ మూడు నెలలకు సరిపడా సన్న బియ్యాన్ని అందచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది. గడువు పెంచడంతో రేషన్ సరుకులను ఇచ్చే గడువును పెంచిన కారణంగా కొంత రద్దీ తగ్గుతుందని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మొత్తం 90 లక్షలకు పైగా రేషన్ కార్డులున్నాయి. అందులో మూడుకోట్ల మందికి సన్నబియ్యాన్ని తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది. ప్రతినెల రేషన్ దుకాణాలకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తుంది. ఎక్కడా బియ్యం కొరత అంటూ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డులు వస్తే మరో ముప్ఫయి లక్షల మంది లబ్దిదారులు పెరిగే అవకాశముంటున్నారు. ఈ సన్నబియ్యం పథకం కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 10,615 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. రద్దీని తగ్గించేందుకు, అందరికీ రేషన్ బియ్యం అందేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ది. 09-06-2025న మోతే మండలానికి చెందిన 69 మంది లబ్ధిదారులకు రూ. 21,00,000/-( ఇరువై ఒక్క లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కలను కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో మోతే మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెలుగు వీరన్న, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ ఎంట్రన్స్ లోనూ అజయ్ మ్యాథ్స్ గైడెన్స్ లో విద్యార్థుల టాప్ ర్యాంక్స్

**నమస్తే హైదరాబాద్ :** ఫోరం ఫర్ ఆర్టీఐ సెక్రటరీ, సీనియర్ మ్యాథ్స్ లెక్చరర్ కుప్పాల.అజయ్ ప్రసన్న కుమార్ గైడెన్స్ లో ఆల్ ఇండియా ప్రతిష్టాత్మకమైన జె ఈ.ఈ ఎంట్రన్స్ 2025లో ఇటీవల సక్సెస్ ఐన విధంగానే,నిన్న వెలువడిన ఎంసెట్ ఈ ఎ పి సి ఈ టిబి2025 ఎంట్రన్స్ ఎగ్జామ్ లో కూడా, ఇంజనీరింగ్ స్ట్రీమ్ లో కె.సంతోష్ ఆంధ్రా స్టేట్ 34 వ ర్యాంక్ సాధించటం గమనార్హం.అంతే కాకుండా ఏప్రిల్ నెలలో అనౌన్స్ చేసిన ఆల్ ఇండియా ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్ ర్యాంక్స్ లో కూడా వి. రామ్ చరణ్ 778 వ ర్యాంక్, కె. సంతోష్ 12,702 సాధించటం విశేషం.అజయ్ గైడెన్స్ లో శిక్షణ తీసుకున్న విద్యార్థులు అందరూ ఇంజనీరింగ్ విభాగంలో జేఈఈ, డీమ్డ్ యూనివర్సిటీస్, మరియు స్టేట్ యూనివర్సిటీస్ లో డొనేషన్ లేకుండా, మంచి పర్సెంటైల్, మంచి ర్యాంక్లు,క్వాలిఫై అయ్యి ఫ్రీ సీట్స్ తెచ్చుకోవటం కూడా గొప్ప విషయం.ముఖ్యంగా టాప్ నాలెడ్జ్ స్టూడెంట్స్ తో మాత్రమే కాకుండా యావరేజ్ స్టూడెంట్స్ కూడా సక్సెస్ అవుతుండటానికి కారణం, రెస్పాన్సిబుల్ గా ఫీల్ అయ్యే ఏ మంచి సబ్జెక్ట్ గల ఉపాధ్యాయులు క్లాసెస్ లో స్టూడెంట్స్ ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచే ఏకాగ్రతతో వింటూ,రోజు రోజుకు కొన్ని కొత్త కాన్సెప్ట్స్ తెలుసు కుంటూ, బట్టీ లేకుండా ఈజీ షార్ట్ కట్స్ ఇంప్రూవ్ చేసుకుంటూ, అనుభవజ్ఞులు, టాలెంట్ కల్గిన లెక్చరర్స్ ఇచ్చే హోమ్ వర్క్ మోడల్స్ క్రమ పద్ధతిలో మ్యాథ్స్ లో ప్రాక్టీస్ చేస్తూ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ టెక్నిక్స్ తెలుసుకుంటే విజయం మన సొంతం అని అజయ్ మీడియా ముఖంగా తెలియచేశారు. అజయ్ మాట్లాడుతూ పెద్ద పెద్ద మెటీరియల్ అంతా భట్టి కొట్టాలి అనే వత్తిడి లేకుండా తన దగ్గర మ్యాథ్స్ గైడెన్స్ తీసుకున్న, మా విద్యార్థులు అందరూ సి బి ఎస్ సి,ఇంటర్మీడియట్ మ్యాథ్స్ రెండు పేపర్స్ లో 100% పాస్ అవ్వటమే కాకుండా, అన్నిరకాల

# మేయర్ గద్వాల విజయలక్ష్మిని కలిసిన జగదీశ్వర్ గౌడ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డివిజన్ల పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తున్నామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.సోమవారం హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,మాదాపూర్,హఫీజ్ పెట్, కొండాపూర్ డివిజన్ పరిధిలోని స్మశానవాటికల అభివృద్ధి పనులు,మంజీరా పైప్ లైన్ రోడ్డు,నల్లగండ్ల చెరువు అభివృద్ధి,నాలాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నేతృత్వంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ హైదరాబాద్ నలుదిక్కుల చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలో చర్చించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

# అభివృద్ధి పనులపై జోనల్ కమీషనర్ ను కలిసిన వి.జగదీశ్వర్ గౌడ్





**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం లో జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే తో నియోజకవర్గ పరిధిలోని అనేక డివిజన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్యంగా వచ్చే వర్షాకాలంలో డ్రైనేజీ,రోడ్డు,సానిటైజేషన్ సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాలని కోరారు,అధికారులు అందరూ డివిజన్లలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో రామలోరి గుడికి మరో రూ 50 లక్షలు

## దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ను కలిసిన మాజీ జడ్పిటిసి బుజ్జి మోతిలాల్

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం గుడుగుంట్ల పాలెం గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి మరియు పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మరో రూ 50 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు కానున్నాయని పాలకవీడు మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్ సోమవారం తెలిపారు.కోటి రూపాయల పైచిలుకు వ్యయంతో నిర్మించిన ఈ దేవాలయంలో వసంత మండపం,యాగశాల స్టీల్ గ్రిల్స్,ఫ్లోరింగ్ నిర్మాణం కొరకు గ్రామ ప్రజల సహకారంతో మ్యాచింగ్ గ్రాంట్ క్రింద రూ 10 లక్షలు దేవస్థానం ఎకౌంట్లో జమ చేసినందున సిజిఎఫ్ నిధుల నుండి రూ 50 లక్షలు మంజూరి చేయాలని స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర భారీ నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి సిఫారసు చేసిన లేఖతో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు ను మర్యాదపూర్వకంగా కలిసి అందజేసి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించినట్లు తెలిపారు. ఈ నిధులతో దేవాలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడుతుందన్నారు. పాలకవీడు మండల ప్రజల పక్షాన మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పిల్లి మాణిక్యారావు గారి కి జన్మ దిన శుభాకాంక్షలు



తెలిపిన పెద కూరపాడు నియోజకవర్గ %ంఎ% నాయకులు చేకూరి వెంకట్ మరియు సొంగ శేషగిరి రాబోయే రోజుల్లో మీరు మరెన్నో ఎన్నో పుట్టిన రోజులు సుఖ సంతోషంగా జరుపుకోవాలని రాజకీయంగా మరెన్నో ఉన్నత స్థాయి కల్గిన పదవులను పొందాలని త్రిముఖ జీసస్, అల్లాహ్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవుళ్ళ ఆశీసులు ఎప్పుడూ మీకు ఉండాలని కోరుతునాను

## బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు లికారుమూరి ఆంజనేష్, జన్మదిన వేడుకలు.





నమస్తే హైదరాబాద్ : . ఈ సందర్భంగా పటేల్ నగర్ ఫస్ట్ లైన్ నందు గల జనసేన పార్టీ ఆఫీస్ నందు పుట్టినరోజు వేడుకలులి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణలి, నల్లమోతు వారి పాలెం గ్రామ అధ్యక్షులు గరిగంటి శ్రీనివాసరావు, సాయన రాంబాబు బాపట్ల పట్టణ జనసైనికులు పసుపులేటి మహేష్, అంకిరెడ్డి అనూష్ కుమార్, కంచర్లపల్లి నరేంద్ర, దండుప్రోలు కిషోర్, కార్తీక్, టిడిపి నాయకులు, భీమా కోటేశ్వరరావు, దాసరి వినోద్, సరికొండ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు

# సందడిగా గ్రామదేవత ఉత్సవాలు

ప్రతాపవిశ్వనాథపురం, మదనాపురం గ్రామాల్లో గ్రామదేవత ఉత్సవాలు రెండోరోజు సోమవారం సందడిగా సాగాయి. పగటి వేషాలు, కోలాటం, కాళికా నృత్యాలతో వేషధారణలు ఆకట్టుకున్నాయి. గ్రామదేవతలకు మహిళలు ముగ్రాటలు సమర్పించి చల్లదనం చేశారు. పీవీపురంలో ఆదివారం రాత్రి సత్యహరిశ్చంద్ర నాటకం ప్రదర్శించారు. సత్యహరిశ్చంద్రునిగా కణితి సూర్యనారా యణ, నక్షత్రకుడిగా వాసునాయుడు, చంద్రమతిగా పద్మావతి తమ పాత్రల్లో జీవించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.


మఱ్రి పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

మెళియాపుట్టి, జూన్ 9(ఆంధ్రజ్యోతి): మెళియాపుట్టిలో రెండు రోజులుగా మఱ్రి పోలేరమ్మ సంబరాలు ఆనందోత్సాహాల నడుమ జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం అమ్మ వారిని ఊరేగించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మహి ళలు పెద్ద ఎత్తున అమ్మవారికి ముగ్రాటలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడమే చంద్రబాబు లక్ష్యం

### – కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



నమస్తే హైదరాబాద్ :, ,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడమే చంద్రబాబు లక్ష్యమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ను కావలి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సన్నీ వంశీ కృష్ణ, అధికారులతో కలిసి వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047వ సంవత్సరానికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నటువంటి సందర్భం లో ఆంధ్రప్రదేశ్ ప్రగతి, ఆంధ్రప్రదేశ్ ఖ్యాతి ఆంధ్రప్రదేశ్ ప్రజల మౌలిక సదుపాయాలు, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ, ఆంధ్రప్రదేశ్ విద్యా విధానం, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతి అన్నిటిని కలగలిపితే భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిపేదానికి భాగంగా ఈరోజున లాంచనంగా స్వర్ణాంధ ఆంధ్రప్రదేశ్ 2047 ని లాంచనంగా ప్రారంభించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో కూడా ఈరోజున ఒక డాక్యుమెంట్ రూపొందించి డాక్యుమెంట్ లో దాదాపు 10 అంశాలు, 10 రకాలైనటువంటి పారామీటర్స్ ని తీసుకొని భవిష్యత్తులో ఏ విధంగా ప్రతి డిపార్ట్మెంట్ ని అభివృద్ధి చేస్తే 2047వ సంవత్సరానికి ఇది స్వర్ణాంధ ప్రదేశగా ఏర్పడుతుంది, ఏ విధమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి, ప్రజల ఆటిట్యూడ్ ని ఎలా మార్చాలి, ప్రజల అవసరాలను ఎలా చూడాలి అన్నిటిని కూడా ఈరోజున కావలి ఆర్డిఓ ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గంకు సంబంధించిన డాక్యుమెంట్ ను తయారు చేస్తున్నందుకు ఈ సందర్భంగా వారిని, వారి టీమ్ ని కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో పారిశ్రామికవాడ ప్రగతికి, ఎయిర్పోర్ట్ లకు, హార్బర్, రామాయపట్నం పోర్ట్ ఇలా అన్నిటిని అనుసంధానం చేసుకుంటూ ఇండస్ట్రీ, అగ్రికల్చర్, ఎడ్యుకేషన్ పరంగా కావలి ప్రగతి పదంలో ముందుకు పోవడానికి వాళ్ళు మంచి డాక్యుమెంట్ తయారు చేస్తారని, వారిని కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు.

# అమరావతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన, సాక్షి ఛానల్, ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలి!



నమస్తే హైదరాబాద్ : మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సాక్షి ఛానల్ ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టుపై చర్యలు తీసుకోవాలని గుడ్లూరు పోలీస్ స్టేషన్ లో మండల తెలుగు మహిళల ఆధ్వర్యంలో గుడ్లూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై వెంకట్రావుకు సోమవారం ఫిర్యాదు చేశారు.

గత మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతిని దేవతల రాజధానిగా వ్యాఖ్యానించారు. దీనిని జీర్ణించుకోలేని వైకాపా నేతలు, సాక్షి ఛానల్ లో డిబేట్ ను ఏర్పాటు చేసింది. ఈ డిబేట్ కార్యక్రమంలో సాక్షి ప్రతినిధి కొమ్మి శ్రీనివాసరావు , కృష్ణంరాజు అనే సీనియర్ జర్నలిస్ట్ అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అని అమరావతి మహిళపై అనుచిత వ్యాఖ్యలు చేశారు.అంతేకాకుండా ఎయిడ్స్ పేషెంట్లు ఉన్న ప్రాంతం అమరావతి అని వ్యాఖ్యానించారు. ఇటువంటి అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన సాక్షి ఛానల్ యాజమాన్యం మీద ఇటువంటి చర్చను కొనసాగించిన కె.శ్రీనివాసరావును మాట్లాడిన జర్నలిస్ట్ కృష్ణంరాజు పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.భవిష్యత్తులో ఎవరూ మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండే విధంగా కఠిన చర్యలను తీసుకోవాలని తెలియజేశారు.

మహిళలపై అసభ్య పదజాలంతో మాట్లాడిన వారిపై కోర్టులో పరువు నష్టం దావా వేసేందుకు కూడా వెనుకాడేది లేదని మహిళలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, తల్లపనేని పార్వతి,సాదినేని రమాదేవి, దామా రాధ, జొన్నలగడ్డ పెంచలమ్మ, సాదినేని వరమ్మ , పోలినేని పద్మ,పోలిచర్ల సుజాత,పోలిచర్ల రామలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వారసులకే వర్తింపు

నమస్తే హైదరాబాద్ : , ,ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కటాఫ్ తేదీని పెంచలేదు. దీంతో లబ్ధిదారుల మరణానంతరం వారసులకే పథకం వర్తిస్తోంది.కొత్తగా భూములు కొనుగోలు చేసిన వందలాది మంది రైతులు ఈ పథకానికి నోచుకోవడంలేదు.ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు..కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరిలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ప్రారంభించింది. దేశవ్యాప్తంగా అర్హతలు కలిగిన రైతు కుటుంబాలకు సాగు దశలో ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు ఈ పథకం రూపొందించింది. ఇందులో భాగంగా రూ.ఆరువేల నగదును ఏడాదిలో మూడు విడతలుగా నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో జమచేస్తూ వస్తోంది. పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 19 విడతలుగా అర్హులైన రైతులకు పరిహారం అందజేసింది.2019 లోపు రిజిస్ట్రేషన్ ఉన్న రైతులకు వర్తింపు..

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ఆరంభం నుంచి ఉన్న రైతులకే ఆర్థిక సాయం అందుతోంది. 2019 తర్వాత భూ క్రయవిక్రయాలు జరిపిన వారిని అనర్హులుగా గుర్తిస్తున్నారు. ఫలితంగా రైతులు రాష్ట్రప్రభుత్వం అందించే రైతు భరోసాపైనే ఆధారపడుతున్నారు. పీఎం కిసాన్ పథకంలో గతంలో ఉన్న లబ్ధిదారు మృతి చెందితే వారసులకే ఆర్థిక సాయం అందుతోంది. కొత్త రైతులు చేసుకున్న దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. 2025 మేలో కొత్త రైతుల వివరాల నమోదుపై అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.అదనంగా 7వేల మందికే.. జిల్లాలోని 61,747 మంది రైతులకే పథకం ఆరంభంలో




పీఎం కిసాన్ సమ్మాన్ నిధి అందింది. లబ్ధిదారులు మృతి చెందాక వారసులు ఆ భూములు పంచుకొని తమ వివరాలను పీఎం కిసాన్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారు. ఇలాంటి వారికి సైతం ఈ పథకం వర్తించింది. వీరు జిల్లావ్యాప్తంగా సుమారు 7,340 మంది ఉన్నట్లు గుర్తించగా.. అదనంగా వీరే ప్రయోజనం చేకూరుతోంది. 2019 తర్వాత భూక్రయ విక్రయాలు చేసిన వారికి పైసా సాయం అందడంలేదు.

# ఆలయాల్లో పురాతన కట్టడాలను కాపాడుతాం

ఆలయాల్లో పురాతన కట్టడాలను కాపాడేందుకు చర్యలు రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మహానంది ఆలయంలో భక్తుల వసతి కల్పనలో భాగంగా దేవదాయ శాఖ నిధులతో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులకు సోమవారం మంత్రి ఎన్ఎండీ ఫరూక్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఆలయం సమీపంలో రూ.10 కోట్లతో నిర్మిస్తున్న 55 వసతి గదుల సముదాయానికి భూమిపూజ, రూ.75 లక్షలతో ఏర్పాటు చేసిన స్టెయిన్ లెస్ స్టీల్ క్యూలైన్ పనులను ప్రారంభించారు. టీటీడీ రూ.1.60 కోట్లతో నిర్మించిన డార్మెంటరీ ప్రారంభం, రూ.3 కోట్ల టీటీడీ నిధులతో నిర్మిస్తున్న 16 గదుల వసతి సముదాయం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆలయాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే శ్రీశైలం ఆలయంలో ఒక స్వచ్ఛంద సంస్థ రూ.6కోట్లతో రాతి కట్టడాలను ఆధునీకీకరిస్తుందన్నారు. మహానంది క్షేత్రంలో కూడ పురాతన కట్టడాలను కాపాడేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో అభివృద్ధి చేస్తామన్నారు. విదేశాల్లోని ఆలయాల్లో రాతికట్టడాలకు నంద్యాల జిల్లాలోని ఆళ్ళగడ్డ నుంచి గ్రానైట్ రాళ్లను తరలిస్తున్నారని చెప్పారు. జిల్లాలో దేవదాయశాఖ పరిధిలో 200 ఆలయాలు రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయన్నారు. సిక్స్ ఏ, సిక్స్ బి, సిక్స్ సి, సిక్స్ డి కింద రూ 7.34 కోట్ల నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ఆలయాల మాన్యం అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక చట్టం తెచ్చామన్నారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎన్నికైన నాటి నుంచి తనకు మహానందితో ఎంతో అనుబం?ధం ఉందన్నారు. మహానందీశ్వరుడి ఆశీస్సులతోనే తాను ఇంతటి స్థాయికి ఎదిగానని తెలిపారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మహానంది క్షేత్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో దేవదాయశాఖ అధికారులు, మండలంలోని టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

NH paper 10-06-25 (4).pmd 4 6/10/2025, 1:59 AM

# పార్లమెంట్ సభ్యులు లావు ని కలిసిన ఎమ్మెల్యే కన్నా



నమస్తే హైదరాబాద్ :
సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు ని గుంటూరు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి. సత్తెనపల్లి అభివృద్ధి. సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.

# అసిస్టెంట్ వ్యాయామ ఉద్యోగుల ఫైనల్ సీనియార్టీ లిస్టులో అవకతవకలు

నమస్తే హైదరాబాద్ : టి.నాగ బ్రహ్మం,కుందుర్తి రవీంద్ర , షపి అనే వ్యక్తి 3 స్థానంలోనూ పాటిబండ్ల శ్రీనివాసరావు షపి అను వ్యక్తి రెండవ స్థానంలో ఉ ండగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగిలిచర్ల లో పనిచేయుచున్న కుందుర్తి రవీందర్ ను జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల కందుకూరు రావాల్సి ఉ ంది.ఆ స్థానాన్ని సీనియార్టీ జాబితాలో 9 స్థానంలో ఉన్న వ్యక్తికి కేటాయించారు. కందుకూరు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న పాడిబండ్ల శ్రీనివాసరావుకు ఆయన పెట్టుకున్న ఆప్షన్ ప్రకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొన్నలూరు రావాల్సి ఉండగా34వ స్థానంలోని ఉన్న వ్యక్తికి కేటాయించడం చేశారు. వీరు ఇరువురు తీవ్రమైన అన్యాయానికి గురి అయ్యారు. దీనికి కారణం మాన్యువల్ కౌన్సిలింగ్ జరపకపోవడమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. విద్యాశాఖ కమిషనర్ కి దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి తగు న్యాయం చేస్తానని చెప్పారు .కమిషనర్ పరిశీలించి రీసైకిల్ చేయించి వ్యాయామ ఉపాధ్యాయులకు న్యాయం చేయగలరని పలువురు ఉ పాధ్యాయులు కోరుతున్నారు.

# 11 వ జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం...

## మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



నమస్తే హైదరాబాద్ : టి. నాగ బ్రహ్మం ,పొగాకు రైతుల సమస్యలు వినడానికి వారికి ధైర్యం చెప్పడానికి వారి తరఫున పోరాటం చేసి వారికి గిట్టుబాటు ధర ఇప్పించడానికి మాజీ సిఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకాశం జిల్లా పొదిలికి శుక్రవారం రానున్నారు. పొగాకు రైతులతో ముఖాముఖి చర్చింస్తారని పేర్కొన్నారు.కందుకూరు నియోజకవర్గము నుండి భారీ సంఖ్యలో పాల్గొని జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రైతులు , వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

# అన్నదాత సుఖీభవ క్రింద వెంటనే 20 వేల రూపాయలు ఇవ్వాలి

నమస్తే హైదరాబాద్ : ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దవడుగూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ క్రింద ప్రభుత్వము రైతులకు కౌలు రైతులకు 90% సబ్సిడీతో కల్తీలేని విత్తనాలు అందించాలని,అదేవిధంగా కౌలుసాగుచేసే రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి, రైతులకు, కౌలు రైతులకు బ్యాంకులు పంటరుణాలు సాగుఖర్చులు అధికమవుతున్నందున స్కేలు అప్ఫైనాన్స్ ఏకరాకు 50,000 రూపాయలు ప్రకారం ఇవ్వాలి,బంగారు పంట ఋణాలను వడ్డీమాత్రమే కట్టించుకోని మాత్రమే బ్యాంకర్లు రెన్యూవల్ చేయాలి,కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ అన్నదాత సుఖీభవ పథకం 20 వేల రూపాయలు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలి,కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం సి2ం50% ప్రకారం పెంచాలి రైతులందరికీ పంటల భీమా ప్రీమియము ప్రభుత్వమేభరించాలనిఅంధ్రప్రధేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ ప్రతాపరెడ్డి కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కార్యదర్శులు ఓబిరెడ్డి, ఆదినారాయణ యాదవ్, రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ నాయకులు గరిడి శివన్న తదితరులు పాల్గొన్నారు



# దళిత గిరిజన బాలికలపై అత్యాచారాలు హత్యలు చేసిన నిందితులపై చర్యలు తీసుకోలేని దళిత మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి.... గార్లపాటి దాసు.



క్రోసూరు... రాష్ట్రంలో దళిత గిరిజన బాలికలపై అత్యాచారాలు హత్యలు చేసిన నిందితులపై చర్యలు తీసుకోలేని దళిత మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానరబుల్ చైర్మన్ గార్లపాటి దాసు డిమాండ్ చేసినారు. సోమవారం క్రోసూరులో పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం పరిటాల సునీత శాసన సభ్యురాలు పరిధి రామగిరి మండలం ఏడుగుర్రాల%జూఖశ్రీశ్రీఴ% గ్రామంలో దళిత బాలిక 9వ తరగతి వరకు చదివి తండ్రి చనిపోవడంతో మతిస్థిమితం లేని తల్లితో ఉంటుండగా అదే కాలానికి చెందిన అబ్బాయి పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి బాలికను లొంగదీసుకుని ఊరు బయట ఏకాంతముగా ఉండగా కొంతమంది వాళ్ళిద్దరు సెల్ఫోన్లో వీడియో తీసి ఆ బాలికను బెదిరించి వీడియో వైరల్ చేస్తూ ఒకరి తర్వాత ఒకరు గత ఆరు నెలలగా 14 మంది బాలికను బెదిరిస్తూ సామూహిక అత్యాచారాన్ని చేసి సభ్యసమాజం తలదించుకునేలా ఈ సంఘటన ఉందన్నారు. ఈ సంఘటన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటానికి ప్రయత్నించగా ముగ్గురు రాజీ చేయటానికి ప్రయత్నించిన బ్రోకర్లు కేసు పెట్టకుండా బెదిరించిన వారి పైన కూడా చర్యలు తీసుకోవాలన్నారు. దళిత గిరిజనులకు రిజర్వేషన్ కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆత్మఘోషిస్తుందన్నారు. రాష్ట్రంలో దళిత ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు మరియు గిరిజన ఎమ్మెల్యేలు అంతా మంది ఉండి ఒక్కరు కూడా మాట్లాడకపోవడం చూస్తే మాట్లాడితే వాళ్ళ పదవులు పోతాయి అనే భయం అనుకుంటా. ఈ కేసుకు సంబంధించి సత్యసాయి జిల్లాలోని లాయర్లు కేసు తీసుకోకుండా నిందితులకు ఉరిశిక్షపడేలాగు సహకరించాలని కోరుచు రాష్ట్ర హెూం మంత్రి అనిత. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీరాంజనేయ స్వామి వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని గార్లపాటి దాసు డిమాండ్ చేసినారు.

# పొన్నలూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి దాసరి గణేష్ కు షైనింగ్ స్టార్ అవార్డు

## దాసరి గణేష్ ను అభినందించిన ప్రధానోపాధ్యాయుడు పొట్లూరి మాధవరావు

నమస్తే హైదరాబాద్ : 2024-2025 విద్యా సంవత్సరము నందు ప్రకాశం జిల్లా, మండల కేంద్రమైన పొన్నలూరు , ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉ న్నత పాఠశాల నందు 10వ తరగతి చదివి ఎస్ ఎస్ సి-2025 పరీక్షల నందు 600 మార్కులకు గాను 541 మార్కులు సాధించిన చిరంజీవి దాసరి. గణేష్ కు ప్రకాశం జిల్లా స్థాయి షైనింగ్ స్టార్స్ అవార్డును సోమవారం ప్రకాశం జిల్లా కలెక్టర్. చేతుల మీదుగా అందచేయడం జరిగింది ఈ అవార్డు నందు ?20,000/- రూపాయలు నగదు బహుమతి, ప్రశంసాపత్రము, మెడల్, మొమెంటో అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా గత 3 సంవత్సరములుగా.ఎస్ ఎస్ సి. పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధిస్తున్న పాఠశాల గెజిటెడ్ హెడ్ మాస్టర్. పొట్లూరి. మాధవరావుని, పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని కలెక్టర్ ప్రత్యేకముగా ప్రశంశించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను విద్యార్థులను చదువు పరంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త కొత్త పథకాలను తీసుకొచ్చి వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర విద్యా ఐటి శాఖ మంత్రి. నారా లోకేష్ పాటు పడుతున్నారని. అదేవిధంగా ప్రకాశం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు రాబోవు 2026 27 సంవత్సరంలో మంచి ఉతిన్ ప్రసాదించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె ప్రభుత్వ పాఠశాల ఉ పాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు అనంతరం ఒంగోలు శాసనసభ్యులు. దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులు రాబోవు సంవత్సరంలో నూటికి నూరు శాతం ఉ త్తీర్ణత సాధించి విద్య నేర్పించిన ఉపాధ్యాయులకు. కన్న తల్లిదండ్రులకు.






ప్రభుత్వానికి. సమాజానికి మంచి పేరు తీసుకురావాలని అక్కడికి వచ్చిన అవార్డు గ్రహీతలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలోనే ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిలు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలతో రహదారులు నిర్మించాలి

రహదారుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా ఉండాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులకు ఆదేశించారు. ఎక్కడైనా నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం కోటబొమ్మాళి మండలం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఆర్అండ్బీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ.. 'రూ.1.75 కోట్లతో జాతీయ రహదారి నుంచి వయా చాకిపల్లి, డీపీఎన్ రోడ్డు వరకు, రూ.1.25 కోట్ల నాబార్డు నిధులతో కొల్లిపాడు-మేఘవరం రహదారి పనులు చేపట్టాలి. పంచాయతీరాజ్ పరిధిలో రూ.6కోట్లతో పెంటూరు నుంచి పొల్లాడ వరకు బీటీ రోడ్డు, రూ.1.95 కోట్లతో జల్లపల్లి నుంచి సీతారాంపల్లి వరకు, రూ.3కోట్లతో బడబంద నుంచి రౌతుపురం వరకు, రూ.1.10 కోట్లతో బీఆర్సీ పురం నుంచి సైలాడ వరకు అవసరమైన బీటీ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలి.




**నమస్తే హైదరాబాద్ :**
మార్కాపురంలో యోగాంధ్ర పై అవగాహన ర్యాలీని సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయం నుండి కోర్టు సెంటర్ వరకు ఇంచార్జ్ ఎంపీడీవో భాగ్యవతి నేతృత్వంలో ర్యాలీ నిర్వహించారు. కోర్టు సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి నినాదాలు చేశారు. మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని సబ్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...

# క్రోసూరు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు ప్రతిభ అవార్డులు







**నమస్తే హైదరాబాద్ :** ఉత్తమ ప్రతిభ చూపిన క్రోసూరు ఏపీ మోడల్ స్కూల్ ఇద్దరు విద్యార్థులకు ప్రతిభ అవార్డులు దక్కాయి. ఇంటర్మీడియట్ ఎస్సీ విభాగంలో జి. నరేష్ అనే విద్యార్థి పదవ తరగతి ఎస్టీ విభాగంలో కుంభ భాను తేజ అనే విద్యార్థినికి ఈ ప్రతిభ పూరస్కారాలు దక్కాయి. 20వేలు రూపాయలు చెక్ నగదు, ప్రశంసా పత్రం, ట్రోఫీ ప్రధానం చేసారని కళాశాల ప్రిన్సిపల్ మేరీ సుసాన్ పేర్కొన్నారు. విద్యార్థుల ప్రగతి పట్ల కాలేజీ ప్రిన్సిపల్, తల్లిదండ్రులు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

# మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేత





**నమస్తే హైదరాబాద్ :** మాగులూరి ఫౌండేషన్ అధినేత భాను ప్రకాష్ సహకారంతో రెగ్యులర్గా కొనసాగుతున్న గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం పెదకూరపాడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో 75 తాళ్లూరు గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేత. అలానే సత్తనపల్లి మండలం ఫణిదం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో.. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేత కార్యక్రమంలో డాక్టర్లు గర్భిణీ స్త్రీలు ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు

# విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు ఏపీ అడుగులు కన్నా






**నమస్తే హైదరాబాద్ :** 175 నియోజకవర్గాల్లో స్వర్ణాంధ్ర విజన్ కార్యాలయాలు వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ .

గత ఐదేళ్ల వైయస్సార్సీపి ప్రభుత్వం సాగించిన అరాచక పాలనలో జరిగిన విధ్వంసం నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా అడుగులు ముందుకు వేస్తుందని స్పష్టం చేశారు.

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో స్వర్ణాంధ్ర విజన్ కార్యాలయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ గా సోమవారం ప్రారంభించారు.

2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేలా "స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్" రూపొందించాం. – సీఎం చంద్రబాబు

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, సహచర ఎంపీలు మరియు ప్రభుత్వ అధికారులతో పాల్గొన శాసన సభ్యులుశ్రీ కన్నాలక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

# సరస్వతి హై స్కూల్ విద్యార్థులకు నాలుగు షైనింగ్ స్టార్ అవార్డులు

**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లాలో నిర్వహించిన " షైనింగ్ స్టార్ అవార్డ్స 2025" ఉత్సవంలో భాగంగా జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే .పరిటాల సునీత , జిల్లా విద్యాశాఖ అధికారి ఎమ్.ప్రసాద్ బాబు మరియు ఇతర అధికారుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను మరియు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగినది. ఇందులో భాగంగానే పెద్దవడుగూరు మండల కేంద్రంలో గల " శ్రీ సరస్వతి హై స్కూల్ " నందు పదవ తరగతి చదివిన పాఠశాల విద్యార్థులు పి. అఖిల్ కుమార్,బి.అభిలాష్ మరియు జె. వర్షిత, అర్. లక్ష్మి ప్రియ లు ఏకంగా నలుగురు విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డు కు అర్హత సాధించడం జరిగినది. ఈ నలుగురు విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ వినోద్ కుమార్ గారి చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డు మరియు ప్రశంసా పత్రాన్ని విద్యార్థులకు అందజేసి వారిని అభినందించడం జరిగినది. ఈ అవార్డు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బి.మారుతి ప్రసాద్ సార్ గారు మరియు అధ్యాపక బృందం విద్యార్థులకు పాఠశాల తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగినదని తెలియజేశారు..



# షైనింగ్ స్టార్స్ ప్రతిభా పురస్కారాల వేడుక

## – పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** కస్తూరిదేవి గార్డెన్స్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో షైనింగ్ స్టార్స్ ప్రతిభా పురస్కారాల వేడుక కార్యక్రమం సోమవారం జరిగింది. జిల్లా వ్యాప్తంగా పదో తరగతిలో అత్యుత్తమ మార్కుల సాధించిన 250 మంది, ఇంటర్ లో అత్యుత్తమ మార్కుల సాధించిన 34 మంది మొత్తం 284 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. ఒక్కొక్కరికి రూ. 20వేలు నగదు పురస్కారం, మెడల్, సర్టిఫికెట్లను అతిథులు ప్రదానం చేశారు. జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు వారి తల్లిదండ్రులు కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మార్కులకు అందుకుంటున్న తొలి అవార్డులు ఇవి అని అన్నారు. సమాజంలోని అందరూ ఉన్నత స్థాయికి రావాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు అన్ని విధాలుగా రాణించాలని అన్నారు. మంత్రి నారా లోకేష్ విద్య రంగంలో ఎన్నో మార్పులు తీసుకువస్తున్నారన్నారు. ప్రజల కోసం శ్రమించే ప్రభుత్వం మనదని, అందరి మేలు కోసం 70 ఏళ్ల యువకుడు చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నారన్నారు. ప్రజలంతా ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. ప్రతి విద్యార్థి ఈ దశలోనే భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. రేపటి విజయం కోసం నేడు మార్గాలు వేసుకోవాలని, జీవితాన్ని మీరే ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. నేడు పడే కష్టం యాభై ఏళ్ల సుఖాన్ని తీసుకు వస్తుందన్నారు. ఓటమి నుంచి గెలుపును నేర్చుకోవాలని, పడినప్పుడే ఎదగడాన్ని నేర్చు కుంటేనే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. తల్లితండ్రులకు పేరు తీసుకు వచ్చినప్పుడే సమాజం విలువను ఇస్తుందన్నారు. కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే విజయం సులభమవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కార్తీక్, నగర మేయర్ స్రవంతి, డిఈవో తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి

జిల్లాలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవనాలు నవంబర్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. సోమవారం హైదరా బాద్ నుంచి సీఎస్ రామకృష్ణారావుతో కలిసి బడిబాట, ఇందిరా మహిళాశక్తి కార్యక్రమాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నవంబర్లో శంకుస్థాపన చేశామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువులోపు పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. విద్యా ర్థుల ఏకరూప దుస్తులతోపాటు పాఠ్య పుస్తకాలను ఈనెల 12న పాఠశా లలో పునఃప్రారంభం నాడు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు.

# నియామక పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలి





నమస్తే హైదరాబాద్ :
ఆంధ్రప్రదేశ్ లో విద్యావ్యవస్థ బలోపేతం అవుతుంది
నియామక పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరిని అభినందించిన శాసనసభ్యులు కన్నా గారుసత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు అంగన్వాడి హెల్పర్స్ సంబంధించిన నియామక పత్రాలను అందించిన.సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు.శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు
ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు పాల్గొన్నారు

# యోగా ద్వారా మానసిక, ఆరోగ్య లాభాలు - ప్రతి ఒక్కరూ యోగా చేయడం అలవర్చుకోవాలి ఎరిక్షన్ బాబు



నమస్తే హైదరాబాద్ :
యర్రగొండపాలెం పట్టణంలో యోగా వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని %=ఒదీ% బంగ్లా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ నందు మానవహారం ఏర్పాటు చేశారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... యోగా చేయడం ద్వారా మానసిక రుగ్మతలు తొలగుతాయని, ప్రజలంతా సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు యోగా చేయడం అలవరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు......

# పేద ప్రజలకు సహాయం అందించడానికి మేము సైతం అంటున్న మొవ్వ పణీంద్ర టీం



నమస్తే హైదరాబాద్ : :: పేద ప్రజలకు సహాయం అందించడానికి మేము సైతం అంటున్న మొవ్వ పణీంద్ర టీం :పేరూరు గ్రామ నివాస అయిన నిరుపేద రైతుకూలి కుటుంబానికి చెందిన గొరిపర్తి వెంకన్న రాజేశ్వరి..దంపతుల కుమార్తె గొరిపర్తి మౌనిక వయసు 11 సంవత్సరాలు గత కొంత కాలం నుంచి అనారోగ్య సమస్యతో బాధపడుతూ మూడు రోజుల క్రితం ఇంటివద్ద మరణించారన్న విషయం అక్కడ ఉన్నటువంటి సోమ సత్యనారాయణ ద్వారా తెలుసుకున్న టువంటి మేము సైతం టీం వారి కుటుంబ సభ్యులకు మా వంతు సహాయంగా ఒక నెల రోజులకి సరిపడా సరుకులు మరియు ఒక రైస్ బ్యాగ్ కొంత ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి బాపట్ల సుధీర్ , దాకరం టిడిపి సర్పంచ్ జాస్తి రాజా, డొక్కు మాల సందీప్ కుమార్, మొవ్వ ఫణీంద్ర లకు కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సభ్యులు హైకోర్టు అడ్వకేట్ గుడిపూడి ఇస్రాయిల్ రాజు, ఎక్స్ జడ్పిటిసి భూపతి రవీంద్ర, సోమ సత్యనారాయణ, సాగర్, గంజి ధర్మ , పొడపాటి సుధీర్, టేకు కనుక చారి, నాగ దాసి విజయ్, దాసరి ప్రకాష్, పొడపాటి నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు

వీరి కుటుంబానికి ఎవరైనా మీ వంతు సహాయం చేయదల్చుకుంటే భాదిత కుటుంబాలఫోన్ నెంబర్లు పెడతామని నేరుగా మీరే వారికి ఫోన్ చేసి మీ వంతు సహాయం చేయగలరని ఆశిస్తూ భవిష్యత్తు లో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని మీఅందరి అసిస్సులుతొ మమ్ము ముందుకు నడిపించి మీ అందరి సహాయ సహకారాలు అందించాలని, మీరందరూ మాటీంని ఆశీర్వాదించాలని మీడియా ద్వారా తెలియచేసారు.

# కృష్ణంరాజు, కొమ్మినేని పై చర్యలు తీసుకోవాలి : మహిళా నాయకులు



నమస్తే హైదరాబాద్ :
యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వి రవణమ్మ అధ్యక్షతన సాక్షి జర్నలిస్ట్ లు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాస్ అమరావతి మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సాక్షి దినపత్రికను తగులబెట్టారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు...

# రాష్ట్ర ప్రతిభ అవార్డు అందుకున్న విజయ విద్యా విహార్ విద్యార్థి



నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు విజయ విద్యా విహార్ హై స్కూల్ లో పదవ తరగతి చదివి మండలంలో అత్యుత్తమ మార్కులు 587/600 సాధించిన, వెదుళ్లపల్లి వెంకట శివ కుమార్ నరసరావుపేట లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డు ను యం. పి కృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ అరుణ బాబు చేతులమీదుగా సోమవారం అందుకున్నాడు. ఈ సందర్భంగా షైనింగ్ స్టార్ అవార్డు సర్టిఫికెట్, మెడల్, 20 వేల రూపాయల నగదు చెక్ ను, విద్యార్థికి అందించారు. ఈ సందర్భంగా మంచి విద్య ను అందిస్తున్న విజయ విద్యా విహార్ హై స్కూల్ యాజమాన్యం ను, ప్రధానోపాధ్యాయులు నోముల కోటేశ్వరరావు కు కలెక్టర్ మరియు యం. పి. లావు కృష్ణ దేవరాయలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ప్రతిభా అవార్డు సాధించిన,వెంకట శివ కు పాఠశాల అధ్యాపక బృందానికి, పాఠశాల చైర్మన్ పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, సెక్రటరీ కొమ్మాలపాటి శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు.

# మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేత





నమస్తే హైదరాబాద్ : మాగులూరి ఫౌండేషన్ అధినేత భాను ప్రకాష్ సహకారంతో రెగ్యులర్గా కొనసాగుతున్న గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం పెదకూరపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 75 తాళ్లూరు గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేత. అలానే సత్తనపల్లి మండలం ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో.. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేత కార్యక్రమంలో డాక్టర్లు గర్భిణీ స్త్రీలు ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు

# లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేకూరి వెంకట్



నమస్తే హైదరాబాద్ : లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెదకూరపాడు నియోజకవర్గం ఎస్సీ నాయకులు చేకూరి వెంకట్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు మాణిక్యరావుకి తెలిపారు. ఈ సందర్భంగా చేకూరి వెంకట్ మాట్లాడుతూ..పిల్లి మాణిక్యరావు ని ప్రజా సేవ కోసం మీరు పాటుపడే తపన మాకు నిత్యం స్ఫూర్తి ని కలిగిస్తూనే ఉంటాయని కొనియాడారు. నీతి నిజాయతీలనే నమ్ముకొని నమ్మిన టీడీపీ జండా కోసం పని చేస్తూ పార్టీ కోసం నిస్వార్థ సేవ అందిస్తున్నారని ఆకాంక్షించారు.. "దేవుడు మీకు మంచి ఆరోగ్యం, సంతోషం, దీరాయుషు ఇవ్వాలని,మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, అదేవిధంగా భవిష్యత్తు లో రాజకీయం గా మరెన్నో పదవులు ఆశించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ నాయకులు సొంగ శేషగిరి,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సినిమా



## అఖిల్ రిసెప్షన్‌లో మహేష్ ధరించిన టీ-షర్ట్ ఎన్ని లక్షలో తెలుసా?

స్టార్ హీరోలు, క్రికెటర్లు ధరించే చొక్కాలు, ప్యాంటు, బ్యాగులు, చెప్పుల ధరల గురించి తరచు చర్చ జరుగుతుంటుంది. ముఖ్యంగా సెలబ్రిటీలు బహిరంగంగా కనిపించినప్పుడు వారు ధరించే దుస్తుల ధరల గురించి తెలుసుకునేందుకు అభిమానులు ఆసక్తి చూపిస్తుంటారు.ఇప్పుడు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ధరించిన టీ-షర్ట్ పై కూడా సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. అక్కినేని నాగార్జున చిన్న కుమారుడు, టాలీవుడ్ యంగ్ హీరో అఖిల్ అక్కినేని ఇటీవలే పెళ్లిపీటలెక్కాడు. జైనబ్ రవ్జీతో కలిసి వైవాహిక బంధంలోకి అడుగుపెట్టాడు. ఆదివారం (జూన్ 8) హైదరాబాద్‌లోని అక్కినేని స్టూడియోస్‌లో గ్రాండ్ రిసెప్షన్ జరిగింది. కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, స్నేహితుల సమక్షంలో అక్కినేని అఖిల్ వివాహం జరిగింది. దీంతో నాగార్జున ఈ వెడ్డింగ్ రిసెప్షన్ కు చాలా మంది సెలబ్రిటీలను ఆహ్వానించారు. అందుకు తగ్గట్టుగానే పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు అఖిల్-జైనాబ్ ల రిసెప్షన్ కు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, భార్య నమ్రతా శిరోద్కర్, కుమార్తె సితార రిసెప్షన్ కు వచ్చి వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.కాగా అఖిల్ వెడ్డింగ్ రిసెప్షన్ లో మహేష్ బాబు ధరించిన దుస్తులు అందరి దృష్టిని ఆకర్షించాయి. ముఖ్యంగా టీ షర్ట్ సింపుల్ గా చాలా బాగుందని కాంప్లిమెంట్స్ వస్తున్నాయి. అయితే ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దుస్తుల బ్రాండ్ 'హెర్మ్స్' నుండి వచ్చిన టీ-షర్ట్. దీని ధర సుమారు 1.51 లక్షల రూపాయలని తెలుస్తోంది. ఈ విషయం తెలుసుకున్న సినీ అభిమానులు, నెటిజన్లు నోరెళ్లబెడుతున్నారు. ఈ టీషర్ట్ ధరతో ఒక లగ్జరీ బైక్ కొనుగోలు చేయవచ్చని చాలామంది అభిప్రాయం వ్యక్తం చేశారు.



## ఏబీసీ జ్యూస్ రోజూ తాగితే ఏమవుతుందో తెలుసా..?



మంచి ఆరోగ్యం కోసం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. మీరు తినే వాటి ప్రభావం నేరుగా మీ ఆరోగ్యంపై ఉంటుంది. అందుకే ఆరోగ్య నిపుణులు అందరూ శరీరానికి కావాల్సిన పోషకాలను ఆహారం ద్వారానే తీసుకోవాలని చెబుతారు. మీకు మంచి ఆరోగ్యం కావాలంటే కొన్ని రకాల జ్యూస్‌లను మీ ఆహారంలో చేర్చుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. పండ్లు, కూరగాయల జ్యూస్‌లలో పోషకాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చాలా రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి మిమ్మల్ని కాపాడతాయి. ఫ్రూట్ జ్యూస్ లు అందరూ తాగుతారు. కానీ.. వాటికంటే ఏబీసీ జ్యూస్ మరింత మంచిది. ప్రతి ఒక్కరూ రోజూ ఏబీసీ జ్యూస్ తాగాలని డైటీషియన్లు చెబుతున్నారు. ఈ జ్యూస్‌లో శరీరానికి కావాల్సిన చాలా పోషకాలు ఉంటాయి. అయితే, ఈ జ్యూస్‌తో కలిగే లాభాలు, నష్టాలు ఏంటో ఇక్కడ చూద్దాం.ఏబీసీ జ్యూస్ అంటే ఏమిటి?:ఏబీసీ జ్యూస్ ఆరోగ్యానికి చాలా మంచిదిగా చెబుతారు. ఏబీసీ అంటే ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్. ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్ జ్యూస్ మిశ్రమం మీ ఆరోగ్యానికి అవసరమైన చాలా పోషకాలను అందిస్తుంది. మీరు 100 %ఎశ్రీ% ఏబీసీ జ్యూస్ తాగితే 45-50 కేలరీలు, 10-12 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 8-9 గ్రాముల చక్కెర, 0.5 గ్రాముల ప్రోటీన్, ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ జ్యూస్ శరీరాన్ని శుభ్రపరచడానికి, జీర్ణక్రియ, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

ఏబీసీ జ్యూస్ తాగడం వల్ల ఉపయోగాలు:ఏబీసీ జ్యూస్ తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు మెరుగుపడతాయి. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ తాగితే శరీరం శుభ్రపడుతుంది (టాక్సిన్స్ తొలగిపోతాయి). బరువు తగ్గాలనుకునే వారికి ఏబీసీ జ్యూస్ చాలా ఉపయోగపడుతుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. క్యారెట్‌లో ఉండే పొటాషియం, ఫైబర్ కడుపు నిండినట్లు ఉంచుతాయి.

జీర్ణక్రియ, చర్మానికి కూడా దీని వల్ల లాభాలు:ఏబీసీ జ్యూస్ తాగడం వల్ల చర్మం మెరుస్తుంది. జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, ఖనిజాలు చర్మం సాగే గుణాన్ని తగ్గిస్తాయి. ముఖంపై వచ్చే వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మీ గట్ ఆరోగ్యాన్ని కాపాడటానికి కూడా ఉపయోగపడుతుంది. ఇది జీవక్రియను పెంచడానికి, ప్రేగు కదలికలను క్రమబద్ధీకరించడానికి, మలబద్ధకం తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే క్యారెట్లు మీ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతాయి.


ఏబీసీ జ్యూస్ వల్ల నష్టాలు: అయితే, ఈ జ్యూస్ తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నప్పటికీ, కొంతమందికి ఇది హానికరం కావచ్చు. ఈ జ్యూస్‌ను ఎక్కువగా తాగడం వల్ల కొంతమందికి గ్యాస్, ఉబ్బరం వంటి జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. డయాబెటిస్ ఉన్నవారు కూడా ఈ జ్యూస్ తాగే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను పెంచే ప్రమాదం ఉంది. మీకు రక్తపోటు సమస్యలు ఉంటే కూడా వీలైనంత తక్కువగా తీసుకోండి. బీట్‌రూట్ మీ రక్తపోటును మరింత తగ్గిస్తుంది. డైటీషియన్ సలహా మేరకు ఈ జ్యూస్ తాగడం మీకు మంచిది.

## మీరు బంగారం అమ్ముతున్నారా? ఈ ముఖ్యమైన విషయాలు తెలుసుకోండి



భారతదేశంలో బంగారం కేవలం పెట్టుబడి సాధనమే కాదు, ఒక సంప్రదాయం కూడా. ప్రజలు దీనిని సురక్షితమైన ఆస్తిగా భావిస్తారు. అవకాశం వచ్చినప్పుడు మంచి లాభాలు ఆర్జించాలని ఆశిస్తారు. కానీ నేటి కాలంలో బంగారం ధర రికార్డు స్థాయికి చేరుకున్నప్పటికీ దానిని అమ్మడం ఇప్పటికీ సులభం కాదు. అధిక ధరకు బంగారాన్ని కొనుగోలు చేసిన చాలా మందికి, ఇప్పుడు లాభం సంపాదించడానికి సరైన సమయం వచ్చినప్పుడు మార్కెట్లో తదనుగుణంగా ధర లభించడం లేదు.బంగారం అమ్మేటప్పుడు సమస్య ఏమిటి?వినియోగదారులు ఆభరణాలు లేదా బంగారు కడ్డీలు వంటి భౌతిక బంగారాన్ని విక్రయించడానికి వెళ్ళినప్పుడు, వారికి తరచుగా మార్కెట్ ధర కంటే తక్కువ రేటును అందిస్తారు. బ్రాండెడ్ ఆభరణాల వ్యాపారులు కూడా కొన్నిసార్లు మేకింగ్ ఛార్జీల పేరుతో, కొన్నిసార్లు వెయిటేజీ పేరుతో తగ్గిస్తారు. ఇది కాకుండా మీ వద్ద బిల్లు లేదా సర్టిఫికేట్ లేకపోతే మీరు పొందే ధర ఇంకా తక్కువగా ఉండవచ్చు.బంగారం అమ్మే ముందు ఈ విషయాలను గుర్తుంచుకోండి:మణిపాల్ ఫిన్‌టెక్ %జజుూ% పూజా సింగ్ మాట్లాడుతూ.. "బంగారాన్ని విక్రయించే ముందు వినియోగదారులు తమ బంగారం హాల్‌మార్క్ చేయబడిందని, కొనుగోలుకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉన్నాయని నిర్ధారించుకోవాలి. పాత ఆభరణాలను విక్రయించడానికి వినియోగదారులు పాత బిల్లులు, %ఖ్జ% పత్రాలు, స్వచ్ఛత ధృవీకరణ పత్రం, బంగారం దొంగిలించలేదని ఒక ప్రకటన తీసుకురావాలని ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (%×దీజీూ%) జాతీయ కార్యదర్శి సురేంద్ర మెహతా అన్నారు.మీకు మార్కెట్లో సరైన ధర లభించకపోతే, మీకు డబ్బు అవసరమైతే బంగారాన్ని అమ్మడం ఒక్కటే మార్గం కాదు. మీరు బంగారు రుణం ఎంపికను కూడా చూడవచ్చు. దీనిలో మీరు మీ బంగారాన్ని తాకట్టు పెట్టి వెంటనే నగదు పొందవచ్చు. తరువాత దానిని తిరిగి పొందవచ్చు. ఈ పద్ధతి మరింత సురక్షితమైనదని, అవసరమైనప్పుడు లాభదాయకమైన ఒప్పందంగా నిరూపించబడుతుందని నిపుణులు విశ్వసిస్తున్నారు.

## తొక్కిసలాట కేసులో ఆర్‌సీబీ యజమాన్యానికి భారీ ఊరటనిచ్చిన హైకోర్ట్..



బెంగళూరు స్టేడియం తొక్కిసలాట కేసులో %=జదీ% యాజమాన్యానికి కర్నాటక హైకోర్టులో స్వల్పం ఊరట లభించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఎవరిని అరెస్ట్ చేయరాదని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. తొక్కిసలాటతో తమకు సంబంధం లేదని, తప్పుడు కేసులు పెట్టారని, వాటిని కొట్టేయాలని %=జదీ% యాజమాన్యం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్ విచారణ జరిపిన హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.విక్టరీ పరేడ్‌కు కోట్లాదిమంది తరలిరావాలన్న ట్వీట్‌తోనే జనం స్టేడియం దగ్గరకు లక్షలాదిమంది తరలివచ్చారని ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ శశికిరణ్ శెట్టి వాదించారు. 30 వేల మంది కేపాసిటీ ఉన్న స్టేడియానికి 5 లక్షల మంది తరలివచ్చారని, అందుకే పరిస్థితి అదుపు తప్పిందన్నారు. అయితే %=జదీ% యాజమాన్యం ట్వీట్ తొక్కిసలాటకు కారణమని ఆరోపించడం తగదని హైకోర్టు వ్యాఖ్యానించింది.కేసు విచారణను ఈనెల 12వ తేదీకి వాయిదా వేసింది న్యాయస్థానం. అప్పటికి ఇంకా అరెస్ట్ చేయని నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులకు సూచించింది. వేడుకలకు రావాలని తాము ఎవరికి ఆహ్వానం పలకలేదని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు %=జదీ% తరపు న్యాయవాది సీవీ నాగేశ్. సీఎం సిద్దరామయ్యనే జనం భారీగా తరలి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా ఈ ఘటనకు బాధ్యత వహించాలని %=జదీ% యాజమాన్యం తరపున ఆయన వాదనలు విన్పించారు.బెంగళూరులో %=జదీ% విక్టరీ పరేడ్ సందర్భంగా చిన్నస్వామి స్టేడియం దగ్గర జరిగిన తొక్కిసలాటలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. 54 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. సీఎం సిద్దరామయ్య , డిప్యూటీ సీఎం శివకుమార్ రాజీనామా చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..